# గాలి మేడలు

కథా నిలయం
5239
శ్రీకాకుళం

## 1

అనుకోకండా ఒక్కసారిగా, చిన్ననాటి మిత్రులంతా యారాడా పార్క్‌లో కలుసుకున్నారు. వేరే వేరే జిల్లాలలో చెదురుమదురుగా వున్నవారు విహార యాత్రకు రావటంవల్ల కలుసుకున్నారు టూరిజం శాఖలో ఉద్యోగం చేస్తూ టూరిజం అభివృద్ధిచేసి విదేశీయుల నాకర్షించాలని శ్రమపడుతున్న వారొచ్చారు. నగరనిర్మాణ సంస్థలో పనిచేస్తున్న వారొచ్చారు. మంచిపేరులను తయారుచేస్తున్న తల్లి దండ్రులొచ్చారు. డాక్టర్స్, యింజనీర్స్, టెక్నిషియన్స్, వ్యాపారం పెట్టు కున్నవారు అంతా సంతోషంతో పలకరించుకున్నారు.

కాసేపు పిల్లలూ పెద్దిలూ, ఆటలూ, మాటలూ అయాక దుప్పట్లు పరిచి కారియర్లువూడదీసి, వాటర్‌బాటిల్స్ గ్లాసెస్ దగ్గరుంచుకుని చేసితెచ్చుకున్నవి తిన్నారు. మళ్లాసరంజామా అంతా బుట్లల్లో సద్దేశారు. దుప్పట్లు మడతలు పెట్టేశారు. ఇటూ అటూ తిరుగుతూ ప్రకృతి సౌందర్యం తిలకించారు.

సముద్రపుహోరూ, విరిగిపడే కెరటాలూ, వువ్వెత్తున పైకిలేచి వేగంగావచే కెరటాలూ, అన్ని వైపులనించీ వరుచు కుంటూవెళ్లి చెలియవి కట్టతాకాలని ప్రయత్నించే అలలూ, వెళ్లేవ్వుడు యిసక తోడుకుపోయే తరంగాలూ ఆనందమిచ్చాయి

ఆకు పచ్చగా కనబడే కొండ శిఖరం, కొంచెంకిందగా కొండమీద కనబడే అడవిచెట్లూ. రెల్లుదుబ్బులూ, అడవిపూలూ వింతగొలిపాయి,

PESS



కైలాష్‌గిరిమీదికి వెళ్ళిచూచి వచ్చినవారు. పదిలక్షల ఖర్చుతో నిర్మించిన నామాలు, అవివిద్యుదాకంగానే వెలిగి యూ నికి గూడా అగపడతాయి, శివపార్వతులు విగ్రహాలూ, బస్సురూటూ, కొండమీద విస్తరించిన నగరం, యిళ్లూ, వ్యాపారం,వాహనాలూ జనులూ చెపుతున్నారు. తాబేలు, నత్త, మొసలి రంగు రాళ్లతో యెంతబాగా నిర్మించారో, పార్కుపూలచెట్లు, మంచి ప్రకృతి దృశ్యాలు పిల్మ్‌తీయచ్చు. చెట్లమొదట్లో చప్టా కూచునితినేందుకు వీలుగా వున్నాయి. సముద్రంచూచారు. నీలంగా కనబడుతున్నాది

పైకి చూచారు. విచిత్రం! అనంతాకాశంలో మబ్బుల మధ్య యెన్నో రంగురంగులమేడలు చిన్నా పెద్దా, అందమైనవీ అంతస్తులుగలవీ కనిపించాయి.

త్రిపురాసురులు ఆకాశంలో మూడుహర్మ్యాలు నిర్మించి వాటిల్లో వుండి గలాటా చేస్తూవుండేవారుట. అవికదలాడుతూ విహరించేవిట.

అలావూహిస్తూ మైమరిచి చూస్తున్నారు విహారయాత్ర కొచ్చినవారు.

యెవరివో! అన్నదో గొప్పవుద్యోగిని

ఆమె పక్కనే నిలబడివున్న అల్లోపతీ వైద్యుడు, సంతోషంతో మొహం మతాబీలాగా వెలిగిపోగా.

ఆమేడ నాదే మేడమ్! నేనేకట్టుకున్నా. నేను గోల్డు మెడల్సు తెచ్చుకుంటూ వైద్యవిద్యలో రాణించాను. మంచి ఉద్యోగం లభించక ప్రైవేట్ ప్రాక్టీస్ పెట్టుకున్నా. చిత్రంగా

యమ్ ప్రాక్టీస్ పెరిగి రెండుచేతులా సంపాందిచా. ఆనరరీ జాబ్ గూడా నన్నువరించింది. ఇంతలో పేపర్లో అడ్వర్‌టయిజ్ మెంట్ కంటబడింది. సైన్యంలోకి, ఓడలో డాక్టరుగా గూడా తీసుకుని చాలా సదుపాయలు కల్గిస్తున్నారని. తిండీగుడ్డలు వుచితం, తిరిగిరాగానే పెద్దవుద్యోగం యిస్తారుట అక్కడా సాహసం, తెలివీ, సమయస్ఫూర్తీ సమర్ధతా చూసి ప్రమోషన్లు గూడా యిస్తారుట. దినపత్రిక చాలక, వార్తల్లో రీలుసు చూవ టమేగాక, వాల్‌పోస్టర్సు గూడా అంటించారు. అవీనాకంట బడ్డాయి. అప్పుడీ మేడకు గాలిలో పునాదిరాయివేశాను. త్వర గానే పూర్తిచేశా, సైన్యంలోకి పోయినా. అక్కడో మంచి మిత్రుడు దొరికి వాడూ సాయపడ్డాడీమేడ లేవటానికి మాకిద్దరికీ ప్రమోషన్లూ లభించాయి.

లండన్‌లో మన ఆంధ్ర శాకాహర భోజనం బాగా లైక్ చేస్తారని విన్నాము. నామిత్రుడు బెంగాలీ అయినా తెలుగు వంటకాలే లైక్‌చేస్తాడు. పెసరట్టు, వక్కపొడీ, అల్లపచ్చడీ, నిమ్మపూరగాయా, అవకాయాచాలా మెచ్చేవాడు, లండన్లో రెస్టారెంట్ పెట్టిబిజినెస్ నడుపుదామని మూడోస్లాబ్ వేసిందివాడే గబగబా మేడపూర్తిచేశాము రెస్టారెంట్ కలకలలాడుతూ కష్ట మర్సు వెయిట్ చేస్తువుండేవారు గల్లాపెట్టినిండిపోయెది. దాని కనుబంధంగా నైట్‌క్లబ్ పెడదామన్నాడు. దానిమిదా రాబడి వుంటుంది అన్నాడు. కాని నేనువాడితో యేకీభవించలేదు,

మాఅమ్మపేర నర్సింగ్‌హోమ్ కట్టించి, మంచివైద్యం సరసమైన ధరకి ప్రజలకి మావూళ్లో అందించాలనివున్నది. న్యూయెక్విప్‌మెంట్సు పంపుతాను, కొత్తథెరపీలు నెర్పి డాక్టర్లను పంపుతాను. నానర్సింగ్‌హోమ్ నడుపుతారు. మధ్య

మధ్యనేను వెళ్లి పలహాదారుగా వుండి చెక్‌చేసివస్తాను ఈరెస్టారెంట్ మీద వచ్చే లాభంలో సగం నువ్వుతీసుకుని, దానితో నీ అభిలాష అమలు చేయి అని రాజీవచ్చాను.

ఇంతలో మేడమ్! ఆక్సిడెంటల్‌గా ఒక అమ్మాయి ఆంధ్రాయే తటస్థపడింది. ఆఅమ్మాయి నాకంటికి డొమెస్టిక్ యానిమల్‌లాగా కనబడింది. దాన్ని మచ్చికచేసి, మేడ సాగాను, షనాదులుగట్టివి వేశాంగదూ మరో అంతస్తు లేవదీయచ్చు. దానిలో ఫాన్సీస్టోరూ, చిన్నబోటిక్ రన్ చేయమని యీఅమ్మాయిని యెంగేజ్ చేతామని పధకం తయారుచేశా, నాలుగో అంతస్తులో రెండగదులు వుచితవైద్యానికి కేటాయించా. వ్రిజసేవగూడా చేతామని ఆశ ఉద్యోగావకాశాలా కల్పించవచ్చు అని ఆలోచిస్తుండగా. నామిత్రుడిని యింటికి రమ్మని అకస్మాత్తుగా తంతిటపా అందింది, వాడి తండ్రిని కిందబెట్టారుట. కొడుకుని చూచిపోతానని కలవరిస్తున్నాడట, వాడుపై అధికారులను మెప్పించి, యెమర్జన్సీ శలవుపొంది వెళ్లాడు, మళ్లారాలేదు. ఐపూలేడు నేనురిలీజై వచ్చేసివాడికోసం యెదురుచూశా మేడమ్. ఆమేడ అప్పటి నించీ గాలిలో కనపడుతూనే వున్నాది. అని నవ్వాడు. ఆమే నవ్వింది, మరో గృహిణి నవ్వుతూ తర్జనితో తన మేడను తన స్నేహితురాలికి చూపుతూ చెప్తున్నాది,

నీలిమా! ఆచిన్నమేడనాదే. అవ్వాడు మానాన్నకు మరో జిల్లాబదిలీ అయింది. నేను యస్సెస్సీ ఫైనల్సు రాయాలి.

అపనికానిచ్చినువ్వురా. ఈలోపలమేము వెళ్ళి స్థిరపడతాము అన్నాడుమానాన్న చాలాపొంగిపోయి మనోవేగంతో సమానంగా ఆమేడ గటగబ కట్టేశాను. నేనూఫస్టకజినూ జతగా స్కూలుకి వెళ్తున్నరోజుల్లో, మానాన్నఫ్రెండ్ ఒక పొలిటీషియన్ లంచ్‌కి పిలిచాడు. చిన్న అందమైన డైనింగ్ రూమ్. డైనింగ్‌టేబిల్ నలుగురికి, అందమైన రోజువుడ్ కుర్చీలు డిన్నర్‌ప్లేట్సు పూల అంచున్నవి గాజుగ్లాసులు, స్పూన్ ఫోర్క్ గాజుగిన్నెలో కమ్మనినెయ్యి. స్టెయిన్‌లెస్ స్టీల్‌కారియరు. దానిలో వేడివేడి భోజనం పింగాళీ గిన్నెల్లో. ఊరగాయలు ఆయనే సర్వ్‌చేస్తూ మారువడ్డిస్తూ, కబుర్లాడుతూ నవ్విస్తూలంచ్ పూర్తి చేశాడు. గాజు కప్పుల్లో ఐస్‌క్రీమ్ వుంచి అందించాడు. చీడా ఆయన వయసూ్ప తక్కువే అట్రాక్టిన్ ఇంకా పెళ్లిచేసుకోలేదు.

అలాగా నేనూ నాఫస్టకజిన్ వన్‌బెడ్‌రూమ్ యింట్లో వుండి చదువుకుంటూ, కారేజ్‌తో భోజనం వస్తుంది. వంటబాధ వుండదనుకుంటూ ఒక అంతస్తు లేవదీశాను. పుస్తకాలషెల్ఫ్పు, గోడ కమర్చిన అల్మరలో దుస్తులు. డ్రెస్సింగ్‌టేబిల్ మీద అలంకారం చేసుకునే వస్తువులు. ముందు కూచునేందుకు చిన్న బల్లా ఆపొలిటీషియన్ నావంకే చూస్తుంటే, నామీద మోజుపెంచుకున్నాడనిపించింది, నాకజిన్ నలుపూ, నేను బాగాయెరుపూ. మంచి దుస్తులూ, చక్కగా డ్రెస్‌చేసుకుంటూ, కట్నం పోయాలనే బాదరబందీ లేకుండా, మానాన్నకు లాభంచూపి, వాడికిచ్చి పెళ్లిచేయమని వాడిని వెంటబెట్టుకెళ్లగలనని రెండో అంతస్తు లేవదీశా కారుషెడ్డూ. చిన్న ఔట్‌హౌస్. సర్వెంటు కోసం ఒకరూమ్ నేను పొదువరిని, పలుకుబడిగలవాడు గనక

నన్ను జాబ్‌లో పెడ్తాడు పొలిటీషియన్. వాడి డబ్బూ నాజీతం చాలు, ఒక్కకొడుకుని గని అపేస్తాను. అంటూ పకాపక నవ్వుతూ తన మేడ వేపే చూసింది.

మరొకజూనియర్ కాలేజ్‌లెక్చరర్. తన దగ్గరగా నిల బడి పైకి చూస్తున్న కుమారితో అన్నాది.

ఆమేడెవరిదోగానీ కుమారీ,!మట్టసంగావుండి, సింపుల్‌గా వున్నాది. లక్షాయాభై వేలతో పూర్తి అయివుండాలి. అంత కంటెయెక్కువకాదు.

అది నాదే సుశీలా. చిన్నచదువు, చిన్నవుద్యోగం చాలనుకుని, సింగిల్‌లైఫ్ లీడ్‌చేయాలని. త్వరగా ఒడ్డున బడాలని ట్రై చేస్తూ ఆమేడకట్టాను. వైట్‌వాష్ చాలన్నా, చౌకరకం ఫర్నిచర్. చిన్నకిచెనెట్టీ, దాంటోనే షెల్ఫులే స్టోర్ చేసేందుకు వీలుగా పెట్టించా,నేనేవంట, వాచ్‌మన్ అనవసరం ఇళ్లమధ్యగా వున్నది. తాళం వేసి జాబ్‌లోకిపోతాను. నేనే యిల్లు శుభ్రం చేస్తాను. పూరగాయులు అప్పడాలు వడియాలు జెనుక్కుంటాను. సర్వెంట్ అక్కర్లేదు. బంధువులొస్తే వాళ్ళను వాళ్లేచూసుకోవాలని చెప్తాను. సింపుల్‌లైఫ్ లీడ్‌చేస్తు అత్తరూ గడబడా లేకుండా హాయిని పూపి-స్తుండగా ఆమేడగాలిలోకి లేచిపోయిరిది. నేను నేలమీదావున్నా. అం తా తా రు మారు అయింది. అనివిచారంగా చూసింది.

అలా వారంతా సముద్రపుఒడ్డున యిటూ అటూ తిరు గుతూ గాలిమేడల్ని చూస్తూనేవున్నారు. ఒకమేడ స్తంభాల మీద లేచింది. రెండో అంతస్తు పూర్తి అయింది మూడోది వేయ

బోతుండగా యెందువల్లో ఆపాల్సివచ్చినట్టున్నది, సంగ లేచిన స్తంభాలూ, చువ్వలూ పిట్టగోడా దానికింకాసున్నా మైనావేయలేదు. అసలు ప్లాస్టర్ పనేకాలేదు.

అదెవరిదో! డబ్బున్నవాళ్లే మొదలెట్టివుండాలి అంటు న్నాడోలా అండ్ ఆర్డర్‌శాఖలో వున్నాయన.

“నాదేనండీ.” అన్నదో లేడీ ఆఫీసర్,

అలా ఆపేశారేం పూర్తి చేయండి. అన్నాడామెను చూస్తు.

యెలా! ఐయెయస్ సులభంగానే పాసైనా, వుద్యోగం లోను జాయినైనా, కాని భర్త అనేవాడందలేదు, చాలా ప్రయ త్నించా. కాని పెళ్లాడటాని కెందుకో భయపడేవారు. చివరి కెలాగై తేనేం పైరలీ పంట పండించే వాడంటాడు. సీజరియన్ ఆపరేషన్‌కి తయారై కొడుకును కనబోతూ మేడలేవదీశా. నా భర్తగారు నెర్పుగా డబ్బుగుంజిస్తున్నారు, ఇంకకూతుర్ని కనాలి, దానికో అంతస్తు అని బిగిన్‌చెశా అవే మీరు చూస్తున్నా స్తంభాలు చువ్వలూ ఆత్రగాని బుద్ధి అల్పంబుగాదే అన్నట్టు రొక్కం అందుకుని సరుకు అందించలేక బైటబడి అరెస్టయి జైలుకెళ్లాడు భర్త తీగకదిలిస్తే డొంకంతా కదులుతుందని శాస్త్రం ఇంకోరాష్ట్రంలో తాను వేరేమేడ లేవదీస్తున్నాడనీ. ద్రాక్షతోట చౌకగా కొన్నాడనీ యింకానేరాలు పైకితెలాయి. భయం అవమానం వల్లమతిపోయింది. మెంటల్‌హాస్పటల్లో వోయాడు, నాడబ్బు కొట్టుకుపోయింది. యెలాగోతప్పించు కుని జాబ్‌లోవుండగలిగాను కాని మేడపూర్తి చేయనేలేక

పోయాను. లక్షలార్జించేవాడు దగాజేసి చనిపోయాడు. కూతురూలేదు, ఒకఅంతస్తు మూడు లక్షలయా ఖైవేలౌతుందని కంటాక్టరు చెప్పాడు కనక అది పూర్తి చేసే అవకాశాలేరాలేదు. అన్నది లేడీ ఆఫీసరు.

ఒక బిజినెస్‌మాన్ విచారంగా తనమేడవంక చూస్తూ కళ్లుతుడుచుకోవటం మరో స్పోర్ట్స్‌మాన్ గమనించాడు.

అలావిచారంగా చూస్తున్నారేం? ఆమేఁడమీదెనా? వానాలకీ యెండలకీ వెలిసిపోయి, మాసిపోయి పాతదైందనా? ఫర్వాలేదండీ! మళ్లా పెయింట్ వేయిస్తే కొత్తమేడలాగా ధగధగలాడుతుంది. డబ్బువదుల్తుందనుకోండి. యెంత తక్కువ అంచనావేసినా ఇరవై వేలుకావచ్చు. పెయింట్ ధరహెచ్చింది కూలీరేటు పెరిగింది. అయితేనేం మేడ అందం సంతరించుకుంటుంది. ఇపుడు కొత్తరకం పెయింట్స్ వస్తున్నాయి. ఫర్నిచర్‌కీ, తలుపులకీ, కిటికీలకీ వార్నిష్ వాడి పెయింట్‌వేస్తే సరికొత్తవిలాగావుంటాయి. ఖర్చుకి వెరవకండి మేడబావున్నది ఇప్పుడిలాటిది కట్టాలంటె యెనిమిదిలక్షలౌతుంది. ఆర్కిటెక్ట్ డ్రాఫ్టుగీసెందుకే అయిదువేలడుగుతాడు. అని నవ్వుతున్నాడు.

అందరూ వుచితంగా సలహాలిస్తువుంటారు టైగర్ నువ్వు ఫుట్‌బాల్ ప్లేయరువిగదూ? నువ్వు లీడరుగావున్న పక్షంవేపు వారెన్నడూ వోడిపోలేదు స్పోర్ట్స్ పత్రికలోనూ, టివి మీద నీబొమ్మచూశాను నేనామేడ, పొదుపువద్యమం నడుపుతూ కడుపు నాయకట్టుకుని, కొత్తగుడ్డలు కొనటం మానేసి పూర్తి చేశాను. మట్టసమైననా మేడలో, నేనూ నా అనుకులవతీ అంద

మైన భార్య వుంటాము. అదిటెక్నికల్ పరీక్షలు పాసైంది. వీలైతే వుద్యోగమూచేస్తుంది. పిల్లల్నిగని పెంచి, పెద్దచేసి పెళ్లిళ్లు చేస్తాము. వేడ్డీళ్లకు చన్నీళ్లుగా భార్య సంపాదనా పిల్లలసంపాదనా కలిపి అప్పులు చేయకుండా రిటైరవుదా మనుకున్నాను, ఒకటీ అరా అతిథీ అభ్యాగతీ వస్తే గౌరవించ గలను అనుకున్నాను. నాచేత భీమాసంస్థవారు పాలసీ కొని పించారు పోస్టల్ స్మాల్ సేవింగ్స్‌వారు నెలనెలా కొంతసొమ్ము తీసుకొనేవారు. అది కార్యకర్తలకి, సుస్త్రీలకు, యింటి రిపేర్లకు అక్కరకు వస్తుందిట. ప్రహరీకట్టి, పూలమొక్కలు, కూరపాదులు, కొబ్బరీ అరటీ నిమ్మ వేశాను. కూరలు కొనక్క ర్లేదు. డబ్బుమిగులుతుందనుకున్నాను. కొబ్బరి, నిమ్మ ఫల సాయమిస్తాయనికున్నాను. అర్థికంగాస్తోమత కలిగివుండాలని నామేనత్త చెప్పింది నిల్వవుండాలని కొంత కోశంలోవేశాను. కాని టైగర్! ఆకోశాగారం దివాలా తీసింది. గూడుపుఠాణీచేసి, బాంక్‌యేజెంట్ తక్కినవారితో కుమ్మక్కైనాడుట. అన్ని అమ్మి రూపాయికి అయిదు పైసలచొప్పున చెల్లిస్తాము అని వాగ్దానం చేశారు, బాంక్‌వారు. తారుమారైంది టైగర్ నన్ను కుంభ కోణంలోయిరికించారు. చెల్లెలు విధవరాలై పిల్లలతో నాయింట చేరింది. దాని మొగుణ్ణినక్సలైట్స్ యెన్‌కౌంటర్లో చంపారుట పెద్ద కొడుకుని టెర్రరిస్టులు కిడ్నాప్‌చేశారు. చెల్లికి నీడా తిండిలేవు ఈయిక్కట్లు నెట్టుకొస్తుంటే. లంబాడా తండాలాగా, అత్తవారు వస్తూవుండేవారు కుటుంబనియంత్రణ పాటించక నాభార్య యేటా కడుపు పంటపండించి నాకు బాధ్యతలెక్కువచేసింది. వారికి పెళ్లిళ్లూ, కొసరులాగా మనుమలూ మనుమరాళ్లూ, అల్లుళ్లు కోడళ్ళు, నన్ను కండచీమలులాగా పట్టుకున్నారు. దాంతో

నామేడనవ్వి, సేచ్ఛకోసం గాలిలో యెగిరి వినీలాకాశంలో స్థావరం యేర్పరచుకున్నది. అదట్లాపోగలగటానికి, దాయాదులు, యిరుగు పొరుగుసాయ పడ్డారు. విషాదంగానవ్వాడు వ్యాపారం చేతగాక నష్టపోయిన ఆసామీ.

డిపార్ట్‌మెంటల్‌స్టోర్ నడుపుతున్న మా టీ క్యాంబ, వయసు మళ్లినా తలకురంగువేసుకుని, కళ్లద్దాలుధరించి, కట్టుడు పళ్లు కనబడేట్టు నవ్వుతూ, పట్టుచీర పట్టురెకా పరవర లాడిస్తూ, యింగ్లీషువాడుతూ అన్నది. ఆమేడ చూశావా ఫ్రెండ్ అది నేనే కట్టించా. నేను సనాతనిష్ఠుని, ఆహితాగ్నిని. వంశ ప్రతిష్ఠకాపాడుతూ ఆచార వ్యవహారాలు చూస్తువుండేదాన్ని వంశాభివృద్ధి జరిగింది. పిల్లల్ని అభివృద్ధిలోకితెచ్చి కీర్తిమంతుల్ని చేశామని చూస్తున్నా వాస్తుశాస్త్ర ప్రకారం అయిల్లు కట్టించా ఖర్చులా చాకిరీ మాఆయనవే అందమైన బిడ్డల్నిగని చక్కగాపెంచా. మాటా: మర్యాదా, ఆచారమూ చూసి గొప్పింటి పిల్లల్ని పంటెడు నగలతో యిస్తామని వస్తారని ఆశించాను. పనీ, పాటా, వంటాపెట్టూ, వీలుంటే ఉద్యోగం గూడా వెలిగిస్తారని మేడలో కూమని అనుకున్నా ఓరోగిష్టి కోడలొచ్చింది. దానివంటినిండా నగలు మేమేదిగేశాము. యెందుకంటే నాచెల్లెలు మొగుడుపోయాడు. అదిఉద్యోగం చేసుకుంటానంటుంటే, దాని అత్తవారు దానికి బలవంతంగా గుండుకొట్టించి సైను పంచకట్టించి రవిక తీసేయించారు. "ఇంకెందుకూ నగలూ పగం ధరకిస్తాకీమీరుకొనుక్కొండి అన్నది చెల్లెలు. బసరబజ్జా అని, దాని నగలన్నీ కొని కోడలికిదిగేశాము. పనీరాదు పాటా రాదు కోడలికి. అతిసుకుమారం కటికదరిద్రం అని ఒగర్చా

ఆయాసమూ దగ్గు ఫిట్సు ధడా అబిడ్డను గనలేదు పెద్దాపరేషన్ జరగాల్సింది తడవతడవకీ. బాగానే ఒదిలించేది మాచేత కొడుకుల్ని కంటున్నదని సరిపెట్టుకున్నాము,

రెండో కోడలన్నా రంభలాంటి వొస్తుంది. ఒంటెడు బంగారంతో వచ్చి, వినయ విధేయతలు గలిగి, యింటెడు చాకీరీ చేసి, అలివెడు గిన్నెలుతోను, మోపెడు బట్టలుతీకి వుపచారం చేస్తుందని, యెదురుచూస్తూ కళ్లల్లో వత్తులేసుకున్కుచున్నా నామేడలో, అయ్యో! ఫ్రెండూ! ఒక యే బ్రాసి పెద్దమ్మ వచ్చింది. దాన్ని చూడంగానే గణం పెరిగి, నువ్వటే కోడలివి? అని పెద్దఘడకర్రి అందుకుని దాన్ని దూరాన్నించే. యింటోకి రాకుండా తరిమేశా. అదెందుకోవోతూవోతూ నవ్వుతూ,

పని చేసి పెడతా. అన్నది.

నీవని పాడుగానూ! నవ్వెందుకే. పనిమనిషిని పెట్టుకుంటేసరిపోలా? అని ఘడకర్రి దానిమీదికివిసిరేశా తరవాతో పుష్కరకాలానికి పెద్దమనసు చేసుకుని, రావచ్చు, క్షమించాను. అరవై యెకరాలున్న ఆసామీ కూతుర్ని నేను. పశ్చాత్తావపడ్డాను అంటే అది దూరాన్నించే నవ్వింది. గడపలోకిగూడా రాలేదు.

చాకిరీ చేయటానికి రాను. నేవస్తానన్నప్పుడు తరిమేశావు అప్పుడు క్రైసిస్ లో వున్నా. అందుకని ఆదుకుంటావేమోనని వస్తానన్నా. అని పరుగెత్తి పారిపోయింది.

ఇంక అల్లుడెట్టివాడనగా, సిరిగలవాడేగాని, పైసా రాల్చాలని తెలియదు, మీరే అన్నీ మీఅమ్మాయికి చేస్తూ నా

క్కాడా చేయాలి, అని దబాయించి, నాదగ్గర్నించి గౌరవమర్యాదలు వడేసిపుచ్చుకున్నాడు.

ఇంకా యేంచెప్పను ఫ్రెండూ! అదిగాలిమేడే అయింది పెట్టిపుట్టడూ. మూడోకోడలి వివరాలు వినగానే మూర్ఛపోయినా ఆమూర్ఛలు నన్ను వదల్నేలేదు, లక్ష్మిదేవి మాట దేముడెఱుగు దాని అప్పలాగావున్నది. ఉన్మాదిని. కావాల్సినంత ఇడుగో మింగటానికి మెతుకుల్లేవుగానీ మీసాల 'సంపెంగ నూనె అని సామెత అత్తయింటికివస్తే గౌరవమర్యాదలందలేదని కొట్టటానికి వచ్చింది, కాలుజారి నేలకూలింది దాంతో అకాలునయమయ్యే వరకు నేనే దానికి వండివార్చి అన్నంతోడాల్సివచ్చింది. తెగ నీలుగు నావంట బాగాలేదని కంప్లెయింట్ చేసింది. నాకొడుకేమో, దానికి సయించేవే, యెలావండాలో అడిగివండు. అని ఫర్మాణ యిచ్చాడు ఫ్రెండూ! ఆమేడ గాలిలో మబ్బుల్లో విహరిస్తుంటేనే బాగున్నాది. దానిలో వున్నాను. నాకోరికలు తీరినాయి అనుకుంటా. మనుమలూ మనుమరాండ్రూ నారక్తమేగా తీసిపోదు. అని విచారంగా నవ్వుతూ మరో వేపు వెళ్లింది.

## 2

అలా అందరూ తమ మేడల్ని చూస్తూ చూపుతూ, విహార యాత్ర చేశారు.

ఇంకా చిన్నవీ పెద్దవీ చాలా మేడలు, మబ్బుమధ్యగా కనిపిస్తు తెల్లని మబ్బులు తొలగి పోగానే తాము కనిపిస్తు తాము మబ్బులలాగే కదలాడుతూ ఆనందమిచ్చాయి విహార యాత్రికులకి.

అలాసాయంకాలం వరకు వ్యధలూ బాధలూ మరిచి ఒకరి కధలు ఒకరు వింటూ యాత్ర సఫలం చేసుకున్నారు.

కొందరికి వాహనాలున్నాయి. వారి సరంజాతో వారు వెళ్లిపోయారు. మరికొందరు రాచబాటవరకు వడిచి సిటీబస్సు అందుకుని వెళ్ళిపోయారు.

మరికొందరు దగ్గరేనని బుట్టలతో వంచులతో నడకందు కున్నారు.

ఇంకా చీకటి పడలేదు, వెలుతురున్నది. ఒకమ్మాయి పైకి చూస్తునడుస్తున్నది.

అదేమిటే? రోడ్డు మీదపడవూ? అన్నాది. ఫ్రెండ్,

నా మేడయింకా కనవడుతూనే వున్నది. అందుకని చూస్తున్నా. అని నవ్వింది యువతి. యేమున్నదా మేడలో?

"అందమైన ఆఫీసర్ మొగుడూ, పిల్లలూ, పని చేసి పెట్టేందుకు నౌకర్లూ, చదువుకునేందుకు పత్రికలూ నవలలూ' నాటకాలూ, చూసేందుకు టివీ, వినేందుకు రేడియో బజారువెళ్లి వచ్చేందుకు కారూ. షెడ్డూ డ్రైవరూ. నాఅందానికి దాసుడై నా మొగుడు నేను కొండమీది కోతి నడిగినా తెచ్చివ్వటం "అని పకాపకనవ్వింది.

చాలా బావున్నది నీమేడ నాకూడా కొంత భాగం అద్దె కివ్వవుగాని, నడు.నడు. ఆటోవస్తున్నది దానిలో యెక్కిపోదాం నీమేడమీదనించి నీదృష్టి మరలటం లేదు దారి బాగాలేదు, గతుకులు, రాళ్లు, అని లాక్కెళ్ళి యెదురుగా వచ్చిన ఆటోలో కూచోబెట్టింది ఫ్రెండ్.

"పోనీవోయ్! మీటర్ ఛార్జ్ చెల్లిస్తాంలే." అన్నాది.